## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మియాపూర్ : 11 కేవీ శ్రీరామ్‌నగర్ ఫీడర్ పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల నిమిత్తం తులసీ నగర్, ఆదిత్య నగర్, శ్రీరామ్ నగర్, సాయిచరణ్ కాలనీ, సాయి ప్రశాంత్‌నగర్, కృష్ణవేణి నగర్, ఇంద్రనగర్, ఇంద్రహిల్స్ ప్రాంతాల్లో గురువారం ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపేయనున్నట్లు భాగ్యనగర్ సెక్షన్ ఏఈ షాబాద్ తెలిపారు.

బాలానగర్ : 33/11 కేవీ విద్యుత్ మరమ్మతు పనులు, చెట్లకొమ్మల తొలగింపు కారణంగా పలుప్రాంతాల్లో సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని బోయిన్‌పల్లి సెంట్రల్ బ్రేక్‌డౌన్ (సీబీడీ) ఏడీఈ పణ్యాల శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఓల్డ్‌బోయిన్‌పల్లి ఫీడర్ పరిధిలోని బాలాజీ ఎన్‌క్లేవ్, మల్లికార్జున కాలనీ, ఫ్రెండ్స్ కాలనీ, యాదవ బస్తీ, సాయికృష్ణ కాలనీ, రమ్య దవాఖాన, బోయిన్‌పల్లి చౌరస్తా, చత్రిగడ్డ, గంగపుత్ర సంఘం, మల్లికార్జున కాలనీ మైనార్టీ స్కూలు, భాగ్యశ్రీ గార్డెన్ ప్రాంతాల్లో, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు హస్మత్‌పేట ఫీడర్ పరిధిలోని హస్మత్‌పేట, ముస్లీంబస్తీ, లయన్ స్టాన్‌కాలనీ, అబ్రార్‌నగర్, ట్రినిటీ టవర్స్, ఎస్ఎస్ రెసిడెన్సీ, సూర్య ఎన్‌క్లేవ్, సత్య ఆర్కేడ్, ఎంరాల్డ్ లేక్ రెసిడెన్సీ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని తెలిపారు.

## డ్రైనేజీ సమస్య పరిష్కరించాలి



అల్లాపూర్ డివిజన్ పరిధిలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని జలమండలి జీఎం ప్రభాకర్‌రావును కార్పొరేటర్ సబీహాబేగం కోరారు. బుధవారం కార్పొరేటర్ సబీహాబేగం ఆయన కార్యాలయంలో జీఎంకు వినతిపత్రం అంజేశారు. అలాగే తాగు నీటి పైపులైన్ల లీకేజీ కారణంగా లోప్రెజర్‌తో పాటు కలుషిత నీరు సరఫరా కావడంతో ఇబ్బందులకు గురవున్నారని పేర్కొన్నారు.

**- అల్లాపూర్**

# వాలెంటిన్ హాయ్ గొప్ప సంఘ సంస్కర్త

### కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



వాలెంటన్ హాయ్ చిత్రపటానికి పూలదండ వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

కుత్బుల్లాపూర్, నవంబర్ 13 : సమాజంలో అంధుల పట్ల జరుగుతున్న వివక్షతకు చలించి వారి కోసం 1984లో ప్రపంచంలోనే మొట్టమొదట అంధ పాఠశాలను ఏర్పాటు చేసిన గొప్ప సంఘ సంస్కర్త వాలెంటిన్ హాయ్ అని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. బుధవారం వాలెంటిన్ హాయ్ జయంతి వేడుకలను పురస్కరించుకొని సుభాష్‌నగర్ డివిజన్ లూయిస్ బ్రెయిలీ భవనంలో వెల్ఫేర్ అసోషియేషన్ ఆఫ్ డీజేబుల్డ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా దివ్యాంగులు, అంధులకు ఎమ్మెల్యే బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేశ్‌రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో – ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, బీఆర్ఎస్ నియోజకవర్గ యువజన అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్‌యాదవ్, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, నాయకులు పాల్గొన్నారు.

## నిజాంపేట దారిలో కుంగిన రహదారి



కుంగిన రోడ్డును పరిశీలిస్తున్న జీహెచ్‌ఎంసీ, ట్రాఫిక్ విభాగాల అధికారులు

మియాపూర్ , నవంబర్ 13 : హైదర్‌నగర్ డివిజన్ నిజాంపేట రోడ్డులో బుధవారం తెల్లవారుజామున దారి ఆకస్మికంగా కుంగి భారీ గుంత ఏర్పడింది. అటుగా భారీ సిమెంట్ లోడ్‌తో వెళుతున్న ఓ లారీ ఆ గుంతలో ఇరుక్కుపోయింది. క్రేన్‌ల సాయంతో ఎట్టకేలకు లారీని బయటకు తీశారు. ప్రధాన రహదారిలో మరో రెండు క్రాసింగ్‌ల వద్ద డ్రైనేజీ లైన్ల నిర్మాణానికి జీహెచ్‌ఎంసీ అధికారులు ట్రాఫిక్ అధికారుల అనుమతి కోసం లేఖలు రాసినా .. స్పందన రాలేదు. రహదారి కుంగటంతో జీహెచ్‌ఎంసీ, ట్రాఫిక్ విభాగాలు ఘటనా స్థలానికి చేరుకుని బారీకేడ్లు అడ్డుపెట్టి ట్రాఫిక్‌ను నియంత్రించారు. రాత్రి అత్యవసర అనుమతులతో డ్రైనేజీ లైన్ల మార్పిడి పనులను జీహెచ్ఎంసీ అధికారులు చేపట్టారు. డ్రైనేజీ లైన్ల నిర్మాణ అనుమతుల కోసం ట్రాఫిక్ అధికారులకు లేఖ రాసినట్లు కూకట్‌పల్లి సర్కిల్ ఇంజినీరింగ్ విభాగం ఈఈ గోవర్ధన్ తెలిపారు. ఘటనా స్థలాన్ని కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు సందర్శించి మరమ్మతులను పరిశీలించారు.

## సీసీ కెమెరాలతో..నేరాల నియంత్రణ

బాలానగర్ : నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని బాలానగర్ ఏసీపీ హనుమంతరావు పిలుపునిచ్చారు. బుధవారం నర్సాపూర్ చౌరస్తాలోని కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్ (సీఐటీడీ)లో బాలానగర్ సీఐ నరసింహరాజు హిందూ, ముస్లిం, క్రైస్తవులతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆయనతో పాటు డీఐ నాగిరెడ్డి హాజరయ్యారు. కాలనీలు, బస్తీల వెల్ఫేర్ అసోసియేషన్ల కమిటీ సభ్యులు తమ పరిధిలోని ప్రార్థన స్థలాలపై దృష్టి సారించాలని సూచించారు. అపరిచితుల విషయంలో అప్రమత్తంగా ఉండి పోలీసులు, డయల్ 100కు గానీ సమాచారం ఇవ్వాలని సూచించారు. సీఐ నరసింహరాజు మాట్లాడుతూ..బాలానగర్ పీఎస్ పరిధిలో ఆలయాలు 34, చర్చీలు 18, చిల్లాలు 6, దర్గాలు 5, మసీదులు 22, గురుద్వార 1 గుర్తించినట్లు తెలిపారు. హిందూ, ముస్లిం, క్రైస్తవుల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించారు. కార్యక్రమంలో ఎస్సైలు సీహెచ్ రాం నారాయణ్, సుభాష్, హాజి మియా, సిబ్బంది పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న బాలానగర్ ఏసీపీ హనుమంతరావు

## సకాలంలో తాగునీటిని అందించాలి



సకాలంలో, సరిపడా తాగునీటిని అందించాలని కోరుతూ బుధవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ వాటర్‌బోర్డు డిప్యూటీ జనరల్ మేనేజర్ చంద్రమోహన్‌కు సీపీఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. సీపీఐ మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ .. నిరుపేదలుండే ప్రాంతాల్లో నీటి సరఫరాలో అన్యాయం జరుగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు నారాయణరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, శ్రీరామ్‌రెడ్డి, రవీందర్‌రావు, ఆశీ, యాదయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

**- దుండిగల్**

## నిరుపేద విద్యార్థులకు చేయూత



నిరుపేద విద్యార్థులకు తమవంతు సహకారం అందిస్తామని పేట్ బషీరాబాద్ సెయింట్ ఆన్స్ హైస్కూల్ విద్యార్థులు ముందుకు వచ్చారు. తమకు తోచిన చదువుకోవటానికి కావల్సిన వస్తువులను కొనుగోలు చేసి పెద్దమొత్తంలో వస్తువులను సేకరించి అత్వెల్లిలోని దైవాలయం, అల్వాల్‌లో ఉన్న ఆయుషా నిలయంలోని విద్యార్థులకు అందజేశారు. ఎన్‌సీసీ బృందం, సిస్టర్స్ పాల్గొన్నారు.

**- కుత్బుల్లాపూర్**

## సీసీ రోడ్డు నిర్మాణ పనులు పరిశీలన



ఆల్విన్ కాలనీ డివిజన్ శంషీగూడలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ వెంకటేశ్ గౌడ్ బుధవారం పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలని, సకాలంలో ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని కార్పొరేటర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్, రఘు, ప్రవీణ్, రామరాజు, సాయికిరణ్, రవికుమార్ పాల్గొన్నారు.

**- మియాపూర్**

## వైభవంగా ధాత్రీ కల్యాణం



కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 13 : కేపీహెచ్‌బీ కాలనీ సర్దార్‌పటేల్ నగర్‌లోని శ్రీ లక్ష్మీ గోదాదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రోత్సాలు వైభవంగా సాగుతున్నాయి. బుధవారం ధాత్రీ కల్యాణ వేడుకలు కమనీయంగా సాగాయి. భక్తుల కోసం అన్నసమారాధనను నిర్వహించారు. కాలనీ పరిసర ప్రాంతాల్లో ప్రజలందరూ వేడుకల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.



## కాలనీ సమస్యలు పరిష్కరించాలి

మియాపూర్ : హైదర్‌నగర్ డివిజన్ రామ్ నరేశ్‌నగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి అభివృద్ధి పనులపై కాలనీ వాసులు పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీని బుధవారం ఆయన నివాసంలో కలిసి విన్నవించారు. కాలనీ అభివృద్ధి తోడ్పాటును అందిస్తానని, త్వరలో ప్రజలతో కలిసి కాలనీలో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గాంధీ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

GLAND INSTITUTE OF PHARMACEUTICAL SCIENCES
Estd: 2009 Sy.No: 551, Shangri-La, Kothapet (V), Shivampet (M) Medak Dist - 502313
Website : www.glandcollege.org.
B.PHARMACY SPOT ADMISSIONS
Candidates may attend for Spot Admissions with all your Original Certificates as required at 10.00 am on 16-11-2024 & 17-11-2024 in our College Premises. Admissions will be made as per the Guidelines prescribed by Convener - TGEAPCET - 2024.
Eamcet Code: GLND PRINCIPAL
9666653882 - 9705198383

## సీఎం సహాయనిధి పేదలకు వరం



సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ

మియాపూర్, నవంబర్ 13 : సీఎం సహాయనిధి పథకం పేదలకు వరమని పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ అన్నారు. ఈ పథకం సాయంతో కార్పొరేట్ స్థాయిలో ఉచితవైద్యం అందుతుందన్నారు. కొండాపూర్ డివిజన్ ప్రేమ్‌నగర్ బీ–బ్లాక్‌కు చెందిన పద్మ గౌడ్‌కు అత్యవసర వైద్యసేవల నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం ద్వారా మంజూరైన రూ. 51 వేల సాయాన్ని చెక్కు రూపంలో పీఏసీ చైర్మన్ గాంధీ బుధవారం తన నివాసంలో అందజేశారు. కార్యక్రమంలో జిల్లా గణేశ్, ప్రసాద్, సత్యం, యాదగిరి, రవిశంకర్ పాల్గొన్నారు.

### అయ్యప్పస్వామి పడిపూజలో ..

హైదర్‌నగర్ డివిజన్ శ్రీనివాస కాలనీలో దాసరి రాహుల్ నివాసంలో బుధవారం జరిగిన అయ్యప్పస్వామి పడి పూజలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రసాద్, రాజేందర్, ఇబ్రహీం, క్రాంతి, స్వామి పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



ఆటోడ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న సీఐ శ్రీనివాస్‌రావు, ఎంవీఐ శ్రీనుబాబు, సీఐలు వెంకటేశ్వర్‌రావు, ముత్తు

కేపీహెచ్‌బీ కాలనీ / మూసాపేట : ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాస్‌రా వు అన్నారు. బుధవారం కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ కాలనీ, అడ్డగుట్ట, మూసాపేట ఆటోస్టాండ్‌లలో అవగాహన కల్పించారు. ఏసీపీ మా ట్లాడుతూ.. ఇటీవల జరిగిన నేరాల్లో ఆటోలను ఉపయోగించి నేరస్తులు తప్పించుకున్నారని ఆటో డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కూకట్‌పల్లి ఏసీపీ పరిధిలోని ఆటోస్టాండ్‌లలో ఆటోల యజమానుల వివరాలు, డ్రైవర్లు, సహాయకుల ఫోన్‌నంబర్లను సేకరించి వారికి ఆయా పీఎస్‌ల నుంచి మై ఆటో సేఫ్ లోగోతో స్టిక్కర్లను అందించనున్నట్లు తెలిపారు. వాహన ధ్రువపత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్‌ను దగ్గర ఉంచుకోవాలని, అపరిచితులు కనిపిస్తే పోలీసులకు సమాచారమివ్వాలని, నేరాలను నియంత్రించేందు కు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి ఎంవీఐ శ్రీనుబాబు, కేపీహెచ్‌బీ కాలనీ సీఐ వెంకటేశ్వర్‌రావు, కూకట్‌పల్లి సీఐ ముత్తు, ట్రాఫిక్ ఏసీపీ జానయ్య ఉన్నారు.



దుండిగల్, నవంబర్13 :నిబంధనలు అతిక్రమించి వాహనాలను నడిపితే చట్టరీత్యా చర్యలు తప్పవని మేడ్చల్ ఏసీపీ శ్రీనివాస్‌రెడ్డి ఆటోడ్రైవర్లకు సూచించారు. సైబరాబాద్ సీపీ అవినాశ్‌మహంతి, మేడ్చల్ డీసీపీ ఎన్.కోటిరెడ్డి ఆదేశాల మేరకు బుధవారం సూరారం, దుండిగల్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఆటోడ్రైవర్లకు నిబంధనలపై అవగాహన కల్పించి, పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆయా పోలీస్‌స్టేషన్ల సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## వివాహిత అదృశ్యం



కొండాపూర్, నవంబర్ 13 : వివాహిత అదృశ్యమైన ఘటన చందానగర్ పీఎస్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్ జిల్లా తాండూరుకు చెందిన లేబర్ ఎరుకుల శ్రీను భార్య ఎరుకుల అంకితతో కలిసి శివాజీనగర్‌లో ఉంటూ పనులు చేస్తుంటాడు. ఈ నెల 11న శ్రీను పనులకు వెళ్లగా.. అంకిత ఇంట్లో ఉన్నది. తిరిగి ఇంటికి వచ్చే సరికి అంకిత కనిపించక పోవడంతో పనిచేస్తున్న చోట, తెలిసిన వారిని, బంధువులను ఆరా తీయగా ఆచూకీ లభించలేదు. కాగా.. అంకిత తరచుగా గుర్తు తెలియని నంబర్‌కు మెసెజ్ చేయడం, మాట్లాడడం చేస్తుండేదని భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### విద్యార్థినిపై చెయ్యి చేసుకున్న విద్యార్థిపై కేసు

దుండిగల్, నవంబర్ 13 : తోటి విద్యార్థినిపై అకారణంగా చెయ్యి చేసుకున్న మరో విద్యార్థిపై దుండిగల్ పీఎస్‌లో బుధవారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దుండిగల్ పీఎస్ పరిధిలో టెక్ మహీంద్రా యూనివర్సిటీలో బీబీఏ జర్నలిజం మొదటి సంవత్సరం చదువుతున్న దినేశ్ పాల్వంచ తన తోటి విద్యార్థిని చెంపలపై అకారణంగా తరగతి గదిలోనే కొట్టాడు. దీంతో బాధిత విద్యార్థిని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### బాలిక ఆచూకీ లభ్యం

మియాపూర్ : మియాపూర్‌లో అదృశ్యమైన బాలిక ఆచూకీ ఆంధ్రప్రదేశ్‌లో లభ్యమైంది. గోకుల్‌ప్లాట్స్‌కు చెందిన యువకుడు ఆనంద్ బాలికకు ప్రేమ పేరుతో మాయమాటలు చెప్పి కాకినాడలోని పెద్దాపురంలోని పరదేశమ్మ కాలనీకి తీసుకెళ్లి ఓ ఇంటిలో నిర్బంధించాడు. ఆటోవాలాలు అక్కడి పోలీసులకు సమాచారం అందించగా.. ఆ నివాసానికి వెళ్లిన పోలీసులు బాలికను గుర్తించి రక్షించారు. బాలిక ద్వారా కుటుంబ సభ్యుల వివరాలు తెలుసుకుని తల్లిదండ్రులకు సమాచారం అందించారు. కాగా నిందితుడు ఆనంద్‌ను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. కాగా ఈ ఘటనపై ఈనెల 10న మియాపూర్ ఠాణాలో మిస్సింగ్ కేసు నమోదైంది.

## హెచ్‌సీయూను సందర్శించిన కేంద్రమంత్రి మజుందార్



గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీని బుధవారం కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి డాక్టర్ సుకాంత మజుందార్ సందర్శించారు. వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొ. బీజే రావు, రిజిస్ట్రార్ డాక్టర్ దేవేశ్ నిగమ్, పాఠశాలల డీన్స్, అన్ని విభాగాల అధిపతులతో కలిసి వర్సిటీలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎమినెన్స్ (ఐఓఈ) పథకం అమలు, పురోగతిపై డైరెక్టర్ ప్రొ. ఘనశ్యామ్ కృష్ణ వారికి పూర్తి వివరాలను వివరించారు. యూనివర్సిటీల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై చర్చించారు. 'ఏక్ పేడ్ మాకే నామ్' ప్రచారంలో భాగంగా క్యాంపస్‌లో మొక్కను నాటారు.

**- కొండాపూర్**

## మౌలిక వసతుల కల్పనకు చర్యలు



మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. బుధవారం పాపిరెడ్డికాలనీ నుంచి జోనల్ కార్యాలయం వరకు చేపట్టిన లింక్‌రోడ్డు పనులు, రాజీవ్ గృహకల్ప కాలనీలోని పలు సీసీరోడ్డు పనులను ఏఈ భాస్కర్‌తో కలిసి పర్యటించారు. బస్తీల్లో వీధిదీపాల ఏర్పాటు, మరమ్మతులు చేపట్టాలని పేర్కొన్నారు. సమస్యలను పరిష్కరించి మెరుగైన వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని జీహెచ్‌ఎంసీ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మణ్ యాదవ్, కొండల్‌రెడ్డి, శ్రీకళ పాల్గొన్నారు.


**- శేరిలింగంపల్లి**

### చికిత్స పొందుతూ భవన నిర్మాణ కార్మికుడు మృతి

దుండిగల్, నవంబర్ 13 : భవనంపై పని చేస్తుండగా ప్రమాదవశత్తు కాలు జారీ కింద పడిన కార్మికుడు చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందిన ఘటన బాచుపల్లి పీఎస్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వనపర్తి జిల్లా, విపంగండ్ల మండలం, తూంకుంటకు చెందిన పి.నాగరాజు(40) తన భార్య సంగీత, ఇద్దరు కొడుకులు, కూతురుతో కలిసి 15 ఏండ్ల కిందట నగరానికి వచ్చి భవన నిర్మాణ కార్మికుడిగా పని చేసుకుంటూ జీవనం పొందుతున్నాడు. కాగా.. నిజాంపేట్‌లోని సాయి అనురాగ్ కాలనీలో కావ్య లే అవుట్‌లోని ప్లాట్ నం. 500, 501లో నాగరాజు మేస్త్రీ పనులు చేసుకుంటండగా తన భార్య కార్మికురాలుగా పని చేసుకుంటూ ఆ ప్రాంతంలో నివాసం ఉంటున్నారు.

ఈ నెల 4న భవనం మూడో అంతస్తులో బయట ప్రాం తంలో పనులు చేస్తుండగా ప్రమాదవశత్తు కిందపడ్డాడు. స్థానికులు నిమ్స్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు తెలిపారు. కాగా మృతుడి భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. దీనికి భవన యజమాని కారణమని, ఎలాంటి భద్రత లేకుండా పనులు చేయించడంతో పాటు దవాఖానలో ఉన్నా నిర్లక్ష్యంగా వ్యవహరించిన అతనిపై చర్యలు తీసుకొని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కాంగ్రెస్ యువజన నాయకుడు ఎత్తరి నాని ప్రభుత్వాన్ని కోరారు.

## సమగ్ర సర్వేకు సహకరించండి



అధికారులకు తన కుటుంబ వివరాలు అందజేస్తున్న బల్దియా స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు, మియాపూర్ కార్పొరేటర్ శ్రీకాంత్

మియాపూర్ , నవంబర్ 13 : ప్రభుత్వం చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేకు ప్రజలంతా సహకరించాలని బల్దియా స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ కోరారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భవిష్యత్ అభివృద్ధికి దీనిని ప్రభుత్వం చేపడుతుందన్నారు. సర్వేలో భాగంగా మియాపూర్ డివిజన్ నాగార్జున ఎన్‌క్లేవ్‌లోని తన నివాసంలో డీసీ మోహన్‌రెడ్డి, ఇతర అధికారులకు కార్పొరేటర్ శ్రీకాంత్ బుధవారం తమ కుటుంబ వివరాలను అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కులగణన ద్వారా వెనకబడిన వర్గాల అభ్యున్నతికి మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు ఈ వివరాలను సేకరిస్తున్నారని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శ్రీకాంత్ పిలుపునిచ్చారు. అధికారులు, సిబ్బందికి ఎటువంటి పత్రాలు ఇవ్వాల్సిన అవసరం లేదని సమాచారం అందిస్తేచాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ రవి, శ్రీనివాస్, కనకరాజు, ఆగమయ్య, వినయ్ పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

Public are hereby informed that my client M/s LIC Housing Finance Ltd. having its Area Office at Himayathanagar are proposing to consider a housing loan to be advanced to 1. Sri Parasu Suresh Babu, S/o. Sri P.Yohan & 2. Smt. D.Padma Priya, W/o. Sri P.Suresh Babu, vide Loan Account No. 700103003214, from their rightful owners Smt. N.Jessica Julianna, Sri S.Lawrence Vincent & Sri B.Ravindra Babu, Rep. by their Regd. Development Agreement cum GPA Holder Smt. B.Siva Parvathi with respect to the property all that the Semi-Finished Flat No. 302 in Third Floor with built up area of 1300 Sft. (including common area) and Car Parking area along with an undivided share of land admeasuring 40.4 Sq.yards out of 404.40 Sq.yards of 'ROCKWELL ENCLAVE', constructed on Plot No. 506, Dismantled House No. 05-506, admeasuring 204 Sq.yards and a building there in Type No. 'A' and all that the part and parcel of the dismantled House No. 5-505 on Plot No. 505/Part, North Side, admeasuring 200 Sq.yards, Type 'B', total admeasuring 404 Sq.yards in Sy.No. 273, 274, 275 & 277 (P) of Sri Sai Ramachandra Naik Nagar, situated at Jeedimetla Village, Medchal, Medchal-Malkajgiri District. It is informed to my client that link documents No. 6647/1989, Dated 29-08-1989 with respect to land Plot No. 506, admeasuring 204 Sq.yards in Sy.Nos. 273, 274, 275 & 277 (P), situated at 'Sri Sai Ramachandra Naik Nagar', Jeedimetla Village, Quthbullapur Municipality, Ranga Reddy District, Registered at SRO Medchal, were lost from the custody of land owner i.e., S.Charles Peter and the same are not traceable.

If any person/s has/have any objection for the loan to be advanced by my client are any matter of claims in respect of the said property, the same may be intimated to the undersigned in writing within 15 days from the date of the publication of this notice, failing which my client may consider the loan application in favour of 1. Sri Parasu Suresh Babu, S/o. Sri P.Yohan & 2. Smt. D.Padma Priya, W/o. Sri P.Suresh Babu, any objections there after shall not be entertain and shall be deemed to have been waived.

**Sd/- M/S ARUN AND ASSOCIATES**
Advocates
# Room No. 6, 4th Floor,
Srinath Commercial Complex,
S.D. Road, Secunderabad,
**Ph: 8008059359.**

**బహిరంగ ప్రకటన**

సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయునదేమనగా, దిగువ షెడ్యూల్‌లో మరింత విపులముగా పేర్కొన్న మరియు i) వెలగ శ్రీకృష్ణ, ii) వెలగ సురేష్ కుమార్ మరియు iii) వెలగ పద్మజ రాణికి చెందిన, తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లా, అమీన్‌పూర్ మండలం, అమీన్‌పూర్ గ్రామంలోని a) సర్వే నం.159/ఎ/1/1లో ఎ.01-39 గుంటలు, b) సర్వే నం.159/ఎ/1/2లో ఎ.02-00 గుంటలు, c) సర్వే నం.159/ఇలో ఎ.04-00 గుంటలు, మొత్తం ఎ.07-39 గుంటలు విస్తీర్ణపు భూమి (''ఆస్తి'') యావత్తుకు సంబంధించి టైటిల్ మరియు యాజమాన్యంను మేము పరిశీలిస్తున్నాము.
ఎవరేని వ్యక్తి లేదా వ్యక్తులు సదరు ఆస్తి లేదా అందలి ఏదేని పోర్షన్‌లో ఏదేని హక్కు, టైటిల్, క్లెయిం లేదా ప్రయోజనం కలిగి ఉన్నచో ఈ ప్రకటన తేదీనుండి పద్నాలుగు (14) రోజులలోగా మద్దతునిచ్చే డాక్యుమెంట్లతో సహా దిగువ సంతకందారుకు వారి క్లెయింలు/అభ్యంతరం(లు)ను దాఖలు చేయవల్సిందిగా సూచించబడుచున్నారు, సదర వ్యవధిలోగా ఎలాంటి క్లెయిం/అభ్యంతరం అందనిచో ఎలాంటి క్లెయిం లేదని మరియు/లేదా వదులుకున్నట్లుగా భావించి సదరు క్లెయింకు ఎలాంటి రిఫరెన్స్ లేకుండా సదరు ఆస్తి యొక్క సదరు లావాదేవీ పూర్తి చేయబడును.
**షెడ్యూల్:** తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లా, అమీన్‌పూర్ మండలం, అమీన్‌పూర్ గ్రామంలోని a) సర్వే నం.159/ఎ/1/1లో ఎ.01-39 గుంటలు, b) సర్వే నం.159/ఎ/1/2లో ఎ.02-00 గుంటలు, c) సర్వే నం.159/ఇలో ఎ.04-00 గుంటలు, మొత్తం ఎ.07-39 గుంటలు విస్తీర్ణపు భూమి, **సరిహద్దులు:** ఉత్తరం: సర్వే నెం.159/పి, దక్షిణం: సర్వే నెం.160 ప్రైడ్ పార్క్ లేఅవుట్, తూర్పు: బాచుపల్లి గ్రామ సరిహద్దు, పడమర: సర్వే నెం.155.
సం/– ప్రవీణ్ కుమార్ తొడుపునూరి, పార్ట్‌నర్
ఇండస్‌లా, హైదరాబాద్, 306, అశోక క్యాపిటల్ రోడ్ నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్–500034